అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 214 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 31 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# ఎన్టీఆర్..వైఎస్..చంద్రబాబు.. కేసీఆర్‌లా.. రేవంత్ బ్రాండ్..హైడ్రా



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలుగు జాతి చరిత్రను ఎన్టీఆర్ కు ముందు.. ఎన్టీఆర్ కు తర్వాత అని చెబుతారు. అప్పటివరకు మదరాసీలుగా ముద్రపడిని తెలుగువారికి 'తెలుగు వారు' అనే గుర్తింపు తెచ్చింది నందమూరి తారకరామారావు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగు ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో నిలిపారు ఆయన. తెలుగువాడి సత్తాను దేశమంతా చాటారు అన్న ఎన్టీఆర్. ఇక తెలుగు రాజకీయాల్లోనూ తెలుగుదేశంతో చాలా మార్పు వచ్చింది. అప్పటివరకు కాంగ్రెస్ చేతుల్లో నలిగిన రాష్ట్రానికి కొత్త దారి చూపించారు. ఇక హైదరాబాద్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఉమ్మడి ఏపీ రాజధాని అయినప్పటికీ.. ఉర్దూ ప్రాబల్యంగా, ఇతర జిల్లాల వారికి పెద్దగా అనుకూలంగా లేని హైదరాబాద్ ను అందరి నగరం చేశారు. నడిబొడ్డున ఉండే అబిడ్స్ లో నివాసం ఉంటూ.. శివారులోని గండిపేటలో ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఇక ఎన్టీఆర్ హయాంలోనే కోస్తా జిల్లాల నుంచి హైదరాబాద్ కు ఉపాధి కోసం తరలిరావడం మొదలైంది. అలా వచ్చినవారు వ్యాపార రంగాల్లో రాణించి.. ఉన్నతస్థాయికి ఎదిగారు.

### బాబు వచ్చారు.. రాత మార్చారు

ఎన్టీఆర్ తర్వాత ఉమ్మడి ఏపీ సీఎం అయినా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపారు. ఎన్ని విమర్శలు ఉన్నా.. భారీ భవంతులతో సైబరాబాద్ అనే అందమైన నగరం ఇప్పుడు మనకు కనిపిస్తోందంటే దానిని పునాది చంద్రబాబు వేసిందే. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బయో టెక్నాలజీ (బీటీ)కి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో ఐటీ సంస్థలతో పాటు ఫార్మాకూ హైదరాబాద్ రాజధాని అయింది. క్షణం తీరికలేని రోజుల్లో.. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ను 25 ఏళ్ల కిందటే హైదరాబాద్ కు తీసుకొచ్చి.. ఈ నగరం పేరు ప్రపంచమంతా వినిపించేలా చేశారు. శంషాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతులు వేలకోట్లలో జరుగుతున్నాయంటే అంది చంద్రబాబు చేసిన ప్రయత్నమే.

### వైఎస్ ఆర్.. చెరగని ముద్ర

ఉత్తమ పాలకుడికి ఉండే.. ఉత్తమ లక్షణం .. గత ప్రభుత్వాలు చేసిన మంచిని కొనసాగించడం. 2004 ఉమ్మడి ఏపీకి సీఎం అయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి అక్షరాలా చేసింది ఇదే. హైదరాబాద్ కు ఏర్పడిన బ్రాండ్ ను ఆయన ఏమాత్రం చెడగొట్టలేదు. సరికదా..? మరింత ఎత్తులకు తీసుకెళ్లారు. భవిష్యత్ అవసరాలను గుర్తెరిగి.. శంషాబాద్ విమానాశ్రయాన్ని చకచకా పూర్తి చేయించారు. ఔటర్ రింగ్ రోడ్ అనే అతిపెద్ద ప్రాజెక్టును చేపట్టారు. ఇప్పుడది ఎంత అవసరమో తెలిసి వస్తోంది. మరోవైపు ఐటీ ఎగుమతులు అంతకంతకూ పెరిగేలా చూశారు. కొత్తకొత్త సంస్థలను ఆహ్వానించారు. ఉప్పల్ లో అంతర్జాతీయ క్రికెట్ మైదానం నిర్మాణమైంది వైఎస్ హయాంలోనే కావడం గమనార్హం.

### మరింత ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక హైదరాబాద్ ను ఆణిముత్యంలా చూసుకున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. అత్యధిక ఆదాయం సమకూర్చే రాజధాని నగరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కుమారుడు, ఐటీ మాజీ ప్రొఫెషనల్ అయిన కేటీఆర్ కు మున్సిపల్, ఐటీ శాఖ అప్పగించి హైదరాబాద్ పై ఫోకస్ పెట్టారు. చురుకైన కేటీఆర్ నాయకత్వంలో.. అమెరికా ఆవల ప్రపంచంలోనే భారీ క్యాంపస్ లకు హైదరాబాద్ కేంద్రమైంది. తరచూ విదేశీ పర్యటనలతోనూ కేటీఆర్ భాగ్యనగరం బ్రాండ్ ను విస్తరింపజేశారు.

### నాలుగో నగరితో రేవంత్ గురి

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్).. నాలుగో నగరం (ముచ్చర్ల బేగరి కంచె).. మురికి నదిగా మారిన మూసీ ప్రక్షాళన.. అంటూ హైదరాబాద్ ఇమేజ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాక.. ఒకప్పుడు లేక్ సిటీగా పేరున్న హైదరాబాద్ ఇప్పుడు లేక్ లెస్ సిటీ అవుతున్న ప్రమాదాన్ని గుర్తించారు. దీంతో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్

12

# అధికారుల నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపం

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**అక్షరవిజేత హైదరాబాద్ :** ప్రభుత్వ పట్టింపులేని తనం, అధికారుల నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పురుగుల అన్నం, కారం మెతుకులు తినలేక చిన్నారులు అర్థాకలితో అలమటిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.

తరగతి గదిలో చదువుకోవాల్సిన విద్యార్థులు, నడిరోడ్డు మీదకు వచ్చి నిరసన తెలుపుతున్నరు. గురుకులాల అధ్వాన్న పరిస్థితుల గురించి ప్రతిపక్షంగా మేము ఎన్ని సార్లు చెప్పినా మీకు చీమకుట్టినట్టైనా ఉండటం లేదు. ముఖ్యమంత్రి రావాలని, సమస్యలు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గురుకుల పాఠశాల విద్యార్థులు డిమాండ్ చేస్తున్నరు. నడిరోడ్డెక్కి నినదిస్తున్న వారి ఆవేదనను మానవత్వంతో అర్థం చేసుకోండి ముఖ్యమంత్రి. విద్యాశాఖ మంత్రిగా కూడా మీరున్నారు. కాబట్టి గురుకులాల్లో నెలకొన్నసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోండి. పరిపాలన మీద దృష్టి సారించి, ప్రజల సమస్యలను పట్టించుకోండి అని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు.

# 'మీసేవ'లో మరో 9 సేవలు..

ఇక నుంచి ఆ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లోనే జారీ




**అక్షరవిజేత హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'మీసేవ'లో మరో 9 సేవలను చేర్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్నాళ్లుగా తాసిల్దార్ కార్యాలయంలో మాన్యువల్‌గా అందిస్తున్న సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెస్తున్నట్టు సీసీఎల్ఏ కార్యాలయం ప్రకటించింది.

కొత్తగా.. గ్యాప్ సర్టిఫికెట్, పౌరుల పేరు మార్పు, మైనార్టీ సర్టిఫికెట్, మరోసారి సర్టిఫికెట్ల జారీ (రీ ఇష్యూ), క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు, మార్కెట్ విలువపై సర్టిఫైడ్ కాపీ, పాత రికార్డుల కాపీలు (ఖాస్రా/సెస్సాలా పహాణీ), 1బీ సర్టిఫైడ్ కాపీలు ఇకపై ఆన్‌లైన్‌లో మీసేవ ద్వారా అందజేయనున్నారు.

# హైదరాబాద్‌లో మరో జూ పార్క్

## - వెయ్యి ఎకరాల్లో ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశాలు



**అక్షరవిజేత హైదరాబాద్ :** రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకోవాలని, వాటిలో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని సూచించారు.

స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశమయ్యారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్‌తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ బయట దాదాపు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ పార్క్‌లో ఉంచాలని, అర్బన్ ఫారెస్ట్రీని అభివృద్ధి చేయాలని చెప్పారు. జామ్? నగర్‌లో అనంత్ అంబానీ 3 వేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని, అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్‌స్టిట్యూట్ తరహాలో నేచర్ వెల్? నెస్? సెంటర్ అనంతగిరిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వెల్? నెస్? సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్రదింపులు జరపాలని, ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగునీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలి

**-భావితరాలకు ఎంతగానో ఉపయోగపడే ప్రాజెక్టును కాపాడుకోవాలి**

**-ప్రాజెక్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి**

**-మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ ను త్వరలో అందుబాటులోకి తేవాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగునీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివ సాగర్ ప్రాజెక్ట్ అనుసంధాన కాలువను, మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటు దుకాణాల సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహమ్మద్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... ప్రజల నిత్య అవసరాలకు వికారాబాద్ మునిసిపాలిటీకి త్రాగు నీరు అందించే శివ సాగర్ ప్రాజెక్టులోకి మురుగు నీరు చేరి కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. భావితరాలకు ఎంతగానో ఉపయోగపడే ఇట్టి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. పూడూరు మండల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల నుండి వచ్చే మురుగు నీరు ప్రాజెక్టు లోకి రావడం వల్ల జరిగే ప్రమాదాన్ని గుర్తించిన కలెక్టర్ మురుగు నీటిని కాలువల ద్వారా మళ్లించేందుకు చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెటును సందర్శించిన కలెక్టర్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.

# మాజీ సీఎం కేసీఆర్ కు, కేటీఆర్ కు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ లకు ధన్యవాదములు తెలిపిన రాంపూర్ గ్రామస్తులు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ నియోజకవర్గం లోని మర్పల్లి మండలం రాంపూర్ గ్రామం ఇంతకు ముందు ఘనపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నప్పుడు ఆ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెయ్యాలని అసెంబ్లీలో గళం వినిపించి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెయ్యటానికి కృషి చేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు అందుకు సహకరించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ని కలిసిన మర్పల్లి మండలం రాంపూర్ గ్రామస్తులు ధన్యవాధాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధు, బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# తిమ్మాయిపల్లి మహంకాళి దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

**అక్షర విజేత నంగునూరు:-** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలోని మహంకాళి దేవాలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ సమక్షంలో వరలక్ష్మీ వ్రతం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుతూ కుంకుమ అర్చన, వరలక్ష్మీ వ్రతం,లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంగమ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, చల్లారం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలోనే 8 నెలలో దాతల సహకారంతో మహంకాళి అమ్మ గుడి నిర్మించుకొని శ్రావణమాసం సందర్భంగా గ్రామ మహిళలందరూ, వరలక్ష్మీ వ్రతం, కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని అమ్మవారి దయతో మా గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలనిఅమ్మవారిని కోరడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ పురోహితుడు బ్రహ్మచారి, గ్రామ మహిళలు గ్రామస్తులు, మహిళలు చిన్నారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అలా వెళ్లి ఇలా వచ్చారు !

**-పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో తిరిగి సొంతగూటికి చేరిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు!!**

**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లో చేరి తిరిగి స్వంత గూటికి చేరిన గంగ పుత్ర సంఘ సభ్యులు మత్స్య కార్మిక సంఘం, బి ఆర్ఎస్ నాయకులు, కోడలి నాగేష్ ,కాముని కిషన్ , గంగారం , గర్రబోయిన నాగరాజు ,ఎంపటి కృష్ణ , పూస నాగరాజు , కరెబాల్ సత్తయ్య, కిషన్ , పూస నర్సింగరావు , ముద్దగాళ్ల సంజీవ్ ,ప్రముఖ సంఘ సేవకుడు పబ్బ మహేష్ గుప్తా అధ్యర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో తిరిగి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ ,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య , తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ ,తాజా మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్ , వంజరికొండల్, కామ్లయ్యగారి లక్ష్మీనారాయణ, పంబాల సంతోష్, మండల యువజన అధ్యక్షుడు పవన్ గుప్తా, తాజా మాజీ భోజ్య తండా సర్పంచ్ రాజు నాయక్, బిజిలిపురం తాజా మాజీ సర్పంచ్ పోచయ్య, బసంపల్లి రామా గౌడ్ ,గొట్టుముక్కల వెంకటేష్, కామ్లయ్యగారి అర్జున్, కొత్తకోట వెంకటేష్ ,నరేష్ , మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ లో ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం భక్తుల వసతి మండపానికి భూమి పూజ చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాంపౌండ్ నిర్మాణం, వసతి రూంల నిర్మాణం, దేవాలయం ప్రాంగణం అభివృద్ధి చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలిపారు

# డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి

**-అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఆగస్టు 28న వికారాబాద్ లోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనల కు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని అన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించు కున్నారని ఆరోపించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని అన్నారు. తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో కూడా నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయన్నారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అధ్యక్షులు, అధికారుల సమీక్షలో మంత్రి పొన్నం



**అక్షర విజేత సిద్దిపేట** హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి మహిళా సంఘాల అధ్యక్షులు, అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, ఇతర ఆర్థిక సహకార మహిళా సంఘాలు, మహిళా సాధికారత, వారి కుటుంబాల ఆర్థిక వృద్ధిపై మహిళా సంఘాల అధ్యక్షులు వివరించారు.

## బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను
# ఈవీఎంల గిడ్డంగికి తరలించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ఈవీఎంల గిడ్డంగికి తరలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం మార్కెట్ యార్డులో చేవెళ్ల పార్లమెంటరీకి సంబంధించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తెరిచారు. వికారాబాద్, తాండూర్, పరిగి శాసనసభ నియోజకవర్గాల బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లను జాగ్రత్తగా పట్టణ కేంద్రంలోని ఈవీఎంల జిల్లా గిడ్డంగికి తరలించి భద్రపరచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవోలు వాసు చంద్ర, శ్రీనివాసరావు, తహసిల్దార్ లు లక్ష్మీనారాయణ, తారా సింగ్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నయామత్ అలీ లు ఉన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**అక్షర విజేత సిద్దిపేట** అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు చేయవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ సూచించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 31 నుంచి సెప్టెంబరు 15 వరకు సిటీ పోలీస్ యాక్టు అమల్లో ఉంటుందన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, సభలు, సమావేశాలు పెట్టుకోవద్దన్నారు. డీజేలపై నిషేదం కొనసాగుతుందని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# హుస్నాబాద్ పద్మశాలి కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూంకు శంకుస్థాపన



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పద్మశాలి నగర్లో రూ.45 లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూంకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. పద్మశాలి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్ లో మరింత సహకారం ఉంటుందని తెలిపారు. నిర్మాణాన్ని త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. పద్మశాలిల అభివృద్ధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థినుల ఎంపిక



**అక్షర విజేత సిద్దిపేట** సెప్టెంబర్ 2 ,3, 4 తేదీలలో నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సిద్దిపేట 9వ తరగతి విద్యార్థినిలు టీ.లక్ష్మీ వైష్ణవి , జే.అర్చనలు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు కే. విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు ,సిద్దిపేట జిల్లాకు పేరు తేవాల్సిందిగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎం. గీతాదేవి, జీ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి శ్రీదేవి ,రాజకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్ మోహన్ గౌడ్ మరియు జ్యోత్స్న ,బాలవాని తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- కలెక్టర్ జిల్లా మ్యాజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద**



**అక్షర విజేత నర్సంపేట** / ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం వారి ఆధ్వర్యంలో ఖానాపురం మండలం బుధారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలోమెడికల్ కళాశాల నర్సంపేట ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించడం జరిగింది.నర్సంపేట పట్టణంలో నూతనంగా ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి ఏర్పాటుచేసిన తర్వాత ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలానే సదుద్దేశంతో కళాశాల ప్రత్యేక వైద్యునిపునుల సహాయంతో ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని బుదరావుపేట గ్రామంలో ఈరోజు మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. ఐ.ప్రకాష్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి నర్సంపేట మాట్లాడుతూమెడికల్ కాలేజీ నర్సంపేటలో ఉండడం ఏ ఆరోగ్య సమస్యకైనా ప్రత్యేక వైద్య నిపుణులచే చికిత్స చేసుకోవడం జరుగుతుందని ఈ ఏరియా ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల గురించివరంగల్ ఎంజీఎం పోవలసిన అవసరం లేదని నర్సంపేట మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని వినియోగించుకోవాలని కోరారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగు చికెన్ గున్యాలాంటి వైరల్ ఫీవర్ వాంతులు విరేచనాలు, తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరడం జరిగింది, అనంతరం డాక్టర్.పూనమ్ కుమారి ఝా, ప్రొఫెసర్, హెచ్ ఒ డి, ఎస్ పి ఎం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట క్యాంపు ఇంచార్జి గారు మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలని కోరడమైనది.అసోసియేట్ ప్రొఫెసర్ సుజాత ప్రజల ఉద్దేశించి మాట్లాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ వైద్య నిపుణుల సేవల పొందాలని అన్ని రకాల వ్యాధుల స్పెషలిస్ట్ లు ఉండడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 221 మంది ప్రజలు పాల్గొన్నారు . జనరల్ మెడిసిన్ 130మంది ఆర్థోపెడిక్ 61 మంది కంటి సంబంధించిన 17 మంది ENT 4 జనరల్ సర్జన్ 1 పీడియాట్రిక్ 3 గైనిక్ సంబంధించిన వారు 5డెంటల్ సంబంధించిన వారు ఆరోగ్య సేవలు పొందారు. ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజన్న ఆర్థోపెడిక్ డాక్టర్ ఆఫ్రిన్ షాన్వాజ్ ఆప్తమాలజీ, డాక్టర్ స్వాతి డెంటల్ డాక్టర్ వెంకట యాదవ్ ఆర్థో డాక్టర్ మనోజ్ఞ గైనిక్ డాక్టర్ రాజు నాయక్ జనరల్ సర్జన్ డాక్టర్ విజయ్ పాల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ సుభాన్ భాషా పీడియాట్రి క్ తండ విజయ్ కుమార్ హెల్త్ ఎడుకేటర్,మార్త,పాల్గొన్నారు. మరియు ఇదే వైద్య శిబిరంలో ఆయుష్ డిపార్ట్మెంట్ వారు కూడా పాల్గొని పలు రకాల ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు ఆయుష్ డిపార్ట్మెంట్ వారు డాక్టర్ మైదం రాజు ఆయుష్ డిస్టిక్ ఇంచార్జ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ సేవలతోపాటు ఆయుష్ సేవలు కూడా పొందాలని ప్రాంత ప్రజలను కోరారు.బుధరావుపేట ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత డాక్టర్ పర్వీన్ మినాజ్ మెడికల్ ఆఫీసర్ జి రాజు డిపిఎం సజయ్ ప్రియాంక శైలజ మొదలగు వారు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్యఫార్మసిస్ట్ శ్రీనివాస చారి హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డిహెల్త్ అసిస్టెంట్స్ గౌడిషాల భాస్కర్ రాంప్రసాద్ రెడ్డి బద్రు నాయక్ జ్యోతి, భార్గవి, ప్రతిభ ఆశా వర్కర్స్జ్యోతి ,శాంత ,భవాని, విజయ రమ, నీల బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**–పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.**



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట్ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం ప్రకృతి వందన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో 100 సంవత్సరాలకు పైబడిన రావి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటేనే రాబోయే రోజుల్లో మనుగడ సాధ్యమవుతుందన్నారు.. నీటిని పొదుపుగా వాడాలని.. మొక్కలను నాటడం తో పాటు సంరక్షించుకోవాలని.. వీలైనంతవరకు వాడకంలో ప్లాస్టిక్ ను నియంత్రించుకోవాలని పేర్కొన్నారు.. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు .. ఉపాధ్యాయ సిబ్బంది మొక్కలు నాటడం తో వృక్షాలకు రాఖీలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులు ఆచార్య బృందం సంస్కార్ విద్యాలయ ఉపాధ్యాయులు. అతిథులు ప్రకృతి వందనం ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్.. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ.. ప్రధానాచార్యులు వీరప్ప.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు సతీష్ గౌడ్ శైలేష్ శ్రావణ్ కుమార్. శ్రీనివాస్. ఆచార్య బృందం.. సంస్కార్ విద్యాలయం.. శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సమావేశం



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** భైంసా మండలం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పోలింగ్ బూత్ స్థాయిలో ఇన్చార్జిల నియమించాలని ఒక్కో బూత్ లో 200 సభ్యత్వ నమోదు చేయించాలని ప్రత్యేకంగా యువకులకు మరియు మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి. సంక్షేమ పథకాలు.దేశం కోసం ధర్మం కోసం ధైర్యశాలి నిర్ణయాలు తీసుకున్నటువంటి విషయాలను కూడా యువకులకు.గ్రామ ప్రజలకు.మహిళలకు వివరించి. విజ్ఞప్తి చేస్తూ దేశం బాగుఉండాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలో. ప్రభుత్వంలో ఉండాలని మీరందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలని ప్రపంచ దేశాల్లో అత్యధికంగా సభ్యత్వ నమోదు భారతీయ జనతా పార్టీకి కలిగి ఉండాలని రానున్న సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చూపించాలని మార్గదర్శనం చేస్తూ కార్యకర్తలు అందరూ ఆయా బూతులలో ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కోఆర్డినేటర్ మల్లెపు సుధాకర్ అధ్యక్షతన ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు జి భూమేష్. కార్యక్రమం జిల్లా కో కోఆర్డినేటర్ సుష్మా రెడ్డి.ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు పటేల్.మాజీ జెడ్పిటిసి సోలంకి భీమ్ రావు.ఎంపీపీ అబ్దుల్ రజాక్. మాజీ జెడ్పిటిసి పండిత్ రావ్. మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్. ప్రధాన కార్యదర్శులు అశోక్ బండారి.బాలాజీ పటేల్.మండల కో కోఆర్డినేటర్లు మహేందర్. తిరుపతి.వివిధ మోర్చాల అధ్యక్షులు సాయినాథ్.రాజేశ్వర్ పటేల్.సీనియర్ నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు. బూత్ అధ్యక్షులు.నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**- వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి కుమార్**



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో భూక్యా తండా ఉల్లేపల్లి,దక్న తండా తానంచర్ల మున్సిపాలిటీ పరిధి లో 11 వ వార్డు 15 వ వార్డు లలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో 250 మంది కి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించి మందులు పంపిణి చేశారు ప్రజలు ముఖ్యం గా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ,ఈగ లు, దోమలు అవాసాలు పెరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని,స్వచ్ఛమైన నీరు త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నపుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల పరీక్షలు ప్రతి రోజు చేయడం జరుగుతుందని ప్రజలు అందరు వినియోగించుకోవాలిని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ, ఝాన్సీ,సిరి, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**అక్షర విజేత సిద్దిపేట** రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం ఎలా అవుతున్నాయి, మరియు ట్రాఫిక్ వైలేషన్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన 20 వాహన యజమానులకు పాత పెండింగ్ చాలాన్స్ ఉన్న వాహనదారుల ద్వారా 12,935/- రూపాయలు కట్టించడం జరిగింది. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర మంత్రి. కందుల దుర్గేష్.ను కలిసిన ఎర్నగూడెం జనసేన నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి.** తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి వర్యులు కందుల దుర్గేష్.ను శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి చిరు సత్కారం చేసారు. ఈ సందర్భంగా మంత్రి కందులు దుర్గేష్ మాట్లాడుతూ జనసేనపార్టీ సమాజ హితం కోసం స్థాపించబడి విలువలతో పనిచేస్తుందని వివేకపథమైన దిశగా సాగుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సమాజ హితంకోసం ప్రతీ ఒక్క జనసైనికులు వీరమహిళలు జనబలంతో ముందుకు కొనసాగాలని దుర్గేష్ అన్నారు.ఈ : కార్యక్రమంలో జనసేన. క్రియాశీలక వాలంటీర్ వర్ధినీడి నరేంద్ర, ఉపాధ్యక్షులు ముంగర కృష్ణబాబు,మండల కమిటి సభ్యులు నూకల శ్రీ కరుణాకర్. నాయకులు పుట్టా సూరిబాబు, కోడూరి భద్రరావు , ప్రశాంత్, పుట్టా మణికంఠ స్వామి , కుప్పాల సత్యనారాయణ, రమణ బాబు తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం





**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్, పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి.ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి.బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి.

వినాయక చవితి, గణేష్ నిమజ్జనంగణేష్, మిలాద్ ఉన్ నబీ పండుగల కార్యక్రమంలో పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని సూచించారు.వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి.గణేష్ మండపాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి, ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి, బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రాత్రి సమయాల్లో రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలి.

వినాయక చవితి/గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాలు మరియు నిమజ్జన కార్యక్రమంలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సమన్వయంగా విధులు నిర్వహించాలి. వినాయక నిమజ్జనం చేసే చెరువు/ కుంటలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించాలని సూచించారు. పెండింగ్ కేసులను వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఒక వ్యక్తిపై షీట్ ఓపెన్ చేసేముందు అతని పూర్తి వివరాలు బయోడేటా బంధువుల వివరాలు ఇంట్రాగేషన్ రిపోర్ట్ తీసుకొని షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఈ డాటానే పరిశీలిస్తారు. దీని ప్రకారమే రివ్యూలు నిర్వహించడం జరుగుతుంది. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ రౌడి కేడి డిసి సీట్లను ప్రతి నెల రివ్యూ చేయాలని సంబంధిత ఏసీపీలకు సూచించారు.

పోలీస్ స్టేషన్లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. గంజాయి కేసులలో ఉన్న నిందితులపై సస్పెక్ట్ సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఓఈలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్లో, ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కళాశాల వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల మరియు సిబ్బంది సర్వీస్ కు సంబంధించిన పెండింగ్ ఉన్న అంశాలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఏఓ కు సూచించారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి.

విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిద్దిపేట ఏసిపి మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు/ సీఐలు/ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**-గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.**

**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు.**

**- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.**



**అక్షర విజేత సిద్దిపేట** బక్రీ చెప్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ జంగపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఏఎస్ఐ ముజీబ్, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేందర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్నగూడెంలో మెడికల్ క్యాంప్ నిర్వహణ

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని బిసి ఏరియా మద్దిపాటి ఫంక్షన్ హాల్ సమీపంలో, పాతపేట ఎస్సీ రామాలయం గుడి వద్ద. మెడికల్ క్యాంపులు నిర్వహించారు ఎమ్. ఎల్ హెచ్పి శిరీష. జ్వర బాధితులకు పరీక్షలు నిర్వహించి. మందులను పంపిణీ చేశారు.. సీజనల్ వ్యాధుల పట్ల. అప్రమత్తంగా ఉండాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి శిరీష, ఏఎన్ఎం అచ్చమ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు



# హైడ్రాతో డ్రామాలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలి**

**-హైడ్రా కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి పోవడం లేదు**

**-బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమోల్ల కృష్ణయ్య**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** హైడ్రా కాంగ్రెస్ పార్టీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుండెల్లో గుణపాలు దించబోతుందని, బిఆర్ఎస్ పార్టీ, సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, టైగర్ భూమోల్ల. కృష్ణయ్య హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతుల రుణమాఫీని, పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో తెలంగాణ లో డ్రామాలాడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై, ఇంత త్వరగా ప్రజల్లో, రైతుల్లో, కార్మికుల్లో, నిరుద్యోగుల్లో, ఉద్యోగుల్లో, మహిళల్లో, వ్యతిరేకత వస్తుందని ఎవరు ఊహించలేరని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడం మరిచిపోయి, గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ఆ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, విమర్శించడానికే వారి సమయం అంతా కేటాయిస్తున్నారని ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఏమాత్రం కృషి చేయడం లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో తెలంగాణ లో కూలుస్తున్న భవనాలన్నింటికీ గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే, పర్మిషన్స్ ఇచ్చిన సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. హైడ్రా పేరుతో హైదరాబాద్ లో ఉన్న చెరువులు, కుంటల ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ లల్లో ధనవంతుల భవనాలను కూల్చడం వల్ల తెలంగాణ ప్రజలకు గాని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గాని, వచ్చే లాభమేమీ లేదని , కక్షపూరితంగానే ప్రతిపక్ష పార్టీల, నాయకుల, కట్టడాలను, మాత్రమే కూల్చుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మంత్రుల, కాంగ్రెస్ పార్టీ ఎంపీల, ఇతర పెద్దల, భవనాలను ఎందుకు హైడ్రా కూల్చడం లేదని ప్రశ్నించారు. హైడ్రా చేస్తున్న తప్పులకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, త్వరలోనే భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలు సైతం హైడ్రా చేపడుతున్న కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నారని, కృష్ణయ్య గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరితంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన, పథకాలను కొనసాగించకుండా ఆపివేయడమేంటని కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గతంలో పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని,ఇప్పుడు ఆ పథకాలు అమలు కాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా కూల్చివేతలు ఆపి, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, తెలంగాణకు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను, అమలు చేయడానికి పూనుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు లక్షల రుణమాఫీ, సగం మంది రైతులకే చేసిందని, ఇంకా మిగతా సగం మంది రైతులకు గూడ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# డిండిలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభం

**అక్షరవిజేత, దేవరకొండ :** డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 68వ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ పోటీలలో సెలక్షన్స్ నిర్వహించి, డివిజన్ స్థాయికి పంపుతున్నట్లు, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను కలిగిస్తుందని ఆయన అన్నారు .వాలీబాల్, కోకో ,కబడ్డీ, క్రీడాంశాలలో సెలక్షన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు .స్థానిక పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి క్రీడాకారులు మోడల్ పాఠశాల క్రీడాకారులు, ఆర్బిఆర్బి పాఠశాల క్రీడాకారులు ,కస్తూర్బా పాఠశాల నుండి, జిల్లా పరిషత్ హై స్కూల్ చెరుకుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కామేపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ గోనబోయినపల్లి ,జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూర్, జిల్లా పరిషత్ హై స్కూల్ తవక లాపూర్ సెలక్షన్స్ లో పోటీపడ్డారు. ఈ క్రీడలను మండలంలోని వివిధ పాఠశాల పి డీలు, పీఈటీలు, యాదయ్య శ్రీ నయ్య ,ఇద్దయ్య, రవి సునీత, నవనీత, జ్యోతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని



వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,క్రీడాకారులు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత మరిపెడ:-** డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో మరిపెడ మండలం గుండెపుడి గ్రామ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కృషితో పేదలకు సీఎంఆర్ చెక్కులను ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 9 నెలల కాలంలోనే నెరవేరుస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం లబ్ధిదారులు పెద్దపులి బికార్య, గర్రెపల్లి ధనమ్మ, గుండ గాని సమ్మయ్య లకు 97000/-రూ విలువ చేసే చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. పేదాలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైన వేచించేందుకు సిద్ధంగా ఉందన్నారు ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ మాజీ సొసైటీ డైరెక్టర్ గడ్డం దామోదర్ రెడ్డి రేఖ శ్రీనివాస్ గౌడ్ పెద్దపులి శ్రీనివాస్ రేఖ మల్లేష్ గౌడ్ కోట కళింగ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ ప్రవీణ్ కుమార్ గౌడ్ సాగాల యాకేష్ ,రేఖ నరేష్ బోడపట్ల ఏకస్వామి బాదావత్ నరేష్ గుండగాని వీరన్న బోడపట్ల అశోక్ సురబోయిన వెంకటేష్ పులుసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, విద్యార్థినిల చట్టాలపై అవగాహన.

**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మరికల్ మండలం లో,మహిళలు, పిల్లల చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, చదువు ద్వారా నే సాధ్యమవుతుందని బి హెచ్ ఈడబ్ల్యు, అధికారినిలు అనిత, రేణుక తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మనోరంజని, ఉపాధ్యాయులు,జ్యోతి, స్వాతి,గీత, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న శ్రీనివాస్ రెడ్డి

**-అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి భరోసా**

**-12 వేల ఆర్థికసాయం అందజేత**



**అక్షర విజేత : వరంగల్ బ్యూరో** మానవసేవే మాధవ సేవ అన్న నానిడినే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు. ఎస్ ఆర్ ఆర్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్ లో కండక్టర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దినెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రికే పరిమితమైన పరిస్థితి ఓ వైపు వైద్య ఖర్చులు, మరో వైపు కుటుంబ పోషణకు అయ్యే ఖర్చులతో ఇబ్బంది పడుతున్నాడు. సమాచారం అందిన వెంటనే బాధితుడు ప్రశాంత్ ను ఆస్పత్రిలో పరామర్శించి 12000 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. డాక్టర్లతో మాట్లాడి ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో లేతకుల మహేందర్ రెడ్డి ,రవీందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పట్టణంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్ ఆర్డర్ కాటన్ దొర విగ్రహం వద్ద గల రోడ్ ఇరువైపులా మొక్కలు నాటిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు , మున్సిపల్ చైర్ పర్సన్ భావనా రత్నకుమారి , టుమెన్ కమిటీ సభ్యులు జొన్నగడ్డ సుబ్బరాయ చౌదరి , కంఠమణి రామకృష్ణ , మద్దిపట్ల శివరామకృష్ణ , కాకర్ల నారాయుడు , దాయన రామక్రిష్ణ , టీ .వి.రామారావు సూర్యదేవర రంజిత్ , కండెల్లి రామారావు , కె .వీర వెంకట లక్ష్మి , బోడపాటి ముత్యాలరావు మురళీకృష్ణ తదితర ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే మా లక్ష్యం

## ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు



**అక్షర విజేత గోపాలపురం** మండలం, రైతు సంక్షేమమే మా లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటిపూడి కాలువ లిఫ్టుటు ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని అన్నారు. తాడిపూడి కాలువ లిఫ్ట్ లిఫ్టుటు నుండి సుమారు 13 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి లిఫ్స్ పై క్లస్టర్లను అభివృద్ధి చేసి, కాలువ పర్యవేక్షణలో గతంలో మాదిరిగా లస్కర్ ను ఏర్పాటు చేసే విధంగా ఆయన దృష్టికి తీసుకునే వెళ్తారని అన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎం జి ఎస్ ఆర్ ఈ ఎస్ ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి వాటిని బ్రతికిస్తే అవి మనలను బ్రతికిస్తాయని ఎమ్మెల్యే మద్యపార్టీ వెంకటరాజు సూచించారు. ముందుగా ప్రాంగణంలోకి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంకట్రాజు ను విద్యార్థులు వివిధ సంస్కృతిక ముత్యాలతో జాతీయగీత పాదాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎడ్లమూడి రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాస్టర్ శ్రీధర్ నందమూరి సత్యనారాయణ, గెడా భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ కోనకం ప్రసాద్, బురేడ్ వాసు చల్ల నాని, కొడవటి వెంకటేశ్వరరావు , ఎంపీడీవో ఆర్ శ్రీదేవి, ఏపీవో రమణ, ఇన్చార్జి ప్రిన్సిపల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన దేశం నాయకులు



**అక్షర విజేత, ద్వారకాతిరుమల** ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన వనమహోత్సవం కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులైన వాసిరెడ్డి ప్రసాద్ పాల్గొని గ్రామంలో మొక్కలు నాటడం జరిగినది మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క వన మహోత్సవ కార్యక్రమం నికి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పింఛన్లు దారులకు శుభవార్త

**అక్షర విజేత, గోపాలపురం మండలం,** పింఛన్లు దారులకు శుభవార్త తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్తంగా అందిస్తున్నామని ఎంపీడీవో ఆర్ శ్రీదేవి తెలిపారు. పత్రిక సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ నెలకు గాను ఒకటో తేదీ ఆదివారం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిధిలో మొత్తం 9168 పింఛన్లకు గాను 3కోట్ల 87 లక్షల 55 వేల రూపాయలును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి కాను 182 మంది సిబ్బందిని పంపిణీకి కొరకు నియమించినట్లు తెలిపారు. వీరుపై 9 మంది మండల స్థాయి అధికారులను సూపర్వైజర్ ఆఫీసర్లుగా నియమించడమైందని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు

# రైతుల రుణ సర్వే ఎడిఎ తనిఖీ..



**అక్షర విజేత : నెల్లికుదురు, మహబూబాబాద్ ప్రతినిధి** మండల కేంద్రం నెల్లికుదురులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డు లేని రూ.2 లక్షల రుణమాఫీ సర్వేను ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. త్వరలోనే రెండు లక్షలకు పైగా పొందిన రుణాలపై ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఎం.ఎ.ఒ షేక్ యాస్మిన్ మాట్లాడుతూ శుక్రవారం నెల్లికుదురు లో 40 మంది రైతుల ఫొటోస్ గ్రూపింగ్ నమోదు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నెల్లికుదురు, మునిగలవీడు ఏఈవోలు వల్లముల ప్రవీణ్,కొంతం కళ్యాణి రైతులు పాల్గొన్నారు.

# మోమిన్ పెట్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే నవీన్ కుమార్

**-జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మోమిన్ పెట్ నూతన సీఐ**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఐ జి పి కార్యాలయం నుండి బదిలీపై వచ్చి వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే నవీన్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. శుక్రవారం మోమిన్ పెట్ సీఐగా బాధ్యతలు తీసుకున్న కే నవీన్ కుమార్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి కి మోమిన్ పేట్ నూతన సిఐ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మోమిన్పేట్ నూతన సిఐ కే నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఆయా గ్రామాల ప్రజలు శాంతి భద్రతలను నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు.

# త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి నల్గొండ కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పోటీలు

**అక్షర విజేత, కొండమల్లేపల్లి.** కొండమల్లేపల్లి గ్రామంలో భగవద్గీత పోటీలు నిర్వహించగా ఆ పోటీలలో మొదటి బహుమతి సాయి సిద్ధార్థ పాఠశాల విద్యార్థి సాత్విక్ రెండో బహుమతి గౌతమి స్కూల్ విద్యార్థి విద్య మూడో బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కిరణ్ గెలుపొందారు. ఈ పోటీలోసాయి సిద్ధార్థ స్కూల్, గౌతమి , కృష్ణవేణి , రెయిన్బో , సంస్కృతి స్కూల్ పాఠశాలలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం ,మేకల శ్రీనివాసులు, మేకల చంద్రమౌళి ,చక్రధర్, ,పరమేష్ ,కార్తీక్ ,రంగారెడ్డి ,వెంకటమ్మ, కవిత లు పాల్గొన్నారు.,

# సేఫ్టీ గార్డులతో తీవ్ర ఇబ్బందులు

**-రైల్వే బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన సేఫ్టీ గార్డులతో రాకపోకలకు ఇబ్బందులు**

**-ట్రాక్టర్ తో పశుగ్రాసం తీసుకెళ్లలేని పరిస్థితి**

**-రైల్వేబ్రిడ్జి దాటి వెళ్లే రైతులకు తప్పని తిప్పలు**

**-రైల్వే బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన సేఫ్టీ గార్డులను తొలగించాలి**

**-గోధుమ గూడ గ్రామ నివాసి పెద్దింటి నర్సింలు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రైల్వే బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన సేఫ్టీ గార్డులతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గోధుమ గూడ గ్రామానికి చెందిన పెద్దింటి నరసింహులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దింటి నవీన్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, 5 గ్రామాల ప్రజలతో పాటు ధారూర్, తాండూర్, కోస్గి తదితర మండలాల గ్రామాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ అన్నారు. వికారాబాద్ మండల పరిధిలోని గోధుమ గూడ గ్రామ సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్ద గత 8 నెలలుగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. గతంలో వికారాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు గోధుమ గూడ,గొట్టిముక్కుల, సర్పన్ పల్లి,ద్యాచారం, ఐనాపూర్, ధరూర్ మండలంలోని తదితర గ్రామాలకు బస్సు వెళ్ళేదనీ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ రూట్ లో ఆర్టీసీ అధికారులు బస్సును నిలిపివేశారు. దీనితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడుగా దాదాపు 8 నెలల క్రితం గోధుమ కూడా రైల్వే బ్రిడ్జికి సేఫ్టీ గార్డులను తక్కువ ఎత్తులో అధికారులు ఏర్పాటు చేశారనీ,దీనితో ఆ బ్రిడ్జి దాటిన తర్వాత పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయనీ అన్నారు. ట్రాక్టర్ లో పశు గ్రాసం తీసుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ పిల్లలను తీసుకెళ్లే పాఠశాల బస్సులు సైతం ఈ బ్రిడ్జి కింద నుండి వెళ్లకుండా అడ్డంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గోధుమ గూడ గ్రామంలో నిత్యం విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. రోజుకు 20 నుండి 30 సార్లు కరెంట్ కట్ అవుతుందని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం!

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండల కేంద్రంలోని శివంపేట లోని రైతు వేదికలోఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. శివంపేట మండలంలో సుమారుగా 51 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయినాయని అన్నారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాలేవని అన్నారు. వారికి త్వరలోనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శివంపేట మండలంలోని రైతులందరికీ రుణమాఫీ అయ్యే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు యాదగౌడ్ రాజశేఖర్, వీరేశం, నాగేశ్వరరావు, పత్రల శ్రీనివాస్ గౌడ్, రాజీపేట వెంకటేశ్వర్, మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేకముగా అలంకరణతో అమ్మవారి దర్శనం




**అక్షర విజేత సిద్దిపేట** సంతోషిమాత అమ్మవారి కథ వ్రత ఉద్యాపణ పూజలో అధిక సంఖ్యలో హాజరైన భక్తులు. సంతోషిమాత అమ్మవారు కోరిన కోరికలు నెరవేర్చే అమ్మగా సిద్దిపేటలో వెలసి ఉన్నదని అమ్మవారిని నమ్ముకున్న భక్తులు అందరూ ఆనందముగా ఉంటారు అని ఆలయానికి విచ్చేసిన భక్తులు ఒక్కొక్కరు ఒక్కో విధమైన అనుభూతిని, వారు కోరుకున్న ఫలితాలను పొందరాను కొందరు తెలియజేశారు.. పూజలో పాల్గొన్న భక్తులకు, సాధారణ దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు శాశ్వత అన్నదాతల సహకారముతో ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ లో భాగముగా అందరికీ అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమములో ఆలయ పూర్వ పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, శ్రీ సంతోషిమాత మాతృ మండలి సభ్యులు, సేవకులు మరియు భక్తులు పాల్గొన్నారు, ఆలయములో రద్దీ ఎక్కువ ఉన్నందున ఆలయానికి విచ్చేసిన కొందరు భక్తులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు సేవలను అందించారు, ఆలయ నిర్వాహకులు వారిని అభినందించారు.

# రాజుల్లా గ్రామంలో అన్నభావు సాఠే జయంతి వేడుకలు



అక్షర విజేత జుక్కల్ కామారెడ్డిజిల్లా బిచ్కుంద మండలంలోని రాజుల్లా గ్రామంలో సాహితి సామ్రాట్ అన్నబాహు సాఠే 104 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, అన్నబావు సాటే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నబాహు సాఠే ప్రపంచంలోనే గొప్ప సాహితీవేత్త అని ప్రశంసించాడు. ఆయన రచించిన రచనలు దేశ, విదేశాల్లో మంచి ప్రజా ఆదరణ పొందాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, ఎందుకంటే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, పిసిసి డెలిగేట్ విట్టల్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు అజయ్ పటేల్,రాజు పటేల్, ఎడ్ల గంగాధర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బలవంతంగా తీసుకెళ్లి టిఆర్ఎస్ కండువా కప్పారు ! మేము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాము. !!



అక్షర విజేత ,శివంపేట. మండల కేంద్రంలోనిటిఆర్ఎస్ నాయకులు మా ఇండ్ల వద్దకు , పొలాల వద్దకు వచ్చి మమ్మలని బలవంతంగా తీసుకెళ్లి వద్దు వద్దు అంటున్న టిఆర్ఎస్ కండువా కప్పారు , కానీ మేము అందరం కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని , అందుకే నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజారెడ్డి మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ గార్ల సమక్షములో కాంగ్రెస్ పార్టీ లో చేరాము అని తెలియచేసారు. ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ నీడలోనే కొనసాగుతామని నవీన్ గుప్త నాయకత్వములోనే పని చేసి గ్రామం అభివృద్ధికీ మరియు కాంగ్రెస్ పార్టీ అబివృద్ధి కై పని చేస్తామని తెలియచేసారు . ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త , గంగపుత్ర సంఘం నాయకులు కొడాలి నాగేష్ , కాముని కిషన్ , గంగారాం , ఎంపటి కృష్ణ , కరవాల సత్తయ్య , కిషన్ , జీడిపల్లి నాగరాజు, పూస నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ , సత్తయ్య , ఈసరపు రాజు గౌడ్, బసంపల్లి ప్రభు లింగం గౌడ్ , వజ్జే శ్రీను , లస్కారి ఆంజనేయులు , సరిగారి నారాయణ , ఈసరపు శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెంకటరాజు



అక్షర విజేత, గోపాలపురం మండలం , గోపాలపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెంకటరాజు . ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడే వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి పలు గ్రామాల నుంచి వివిధ రోగాలతో వచ్చే పేషెంట్లకు మేలైన వైద్యం అందించే దిశగా పనిచేయాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ వార్డును పరిశీలించి శుభ్రంగా ఉండాలని సేనటేజింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు పరిశుభ్రం పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు

# ఆర్కే-4 గడ్డ ఏరియాలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టిన పోలీసులు





అక్షర విజేత రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆర్కే-4 గడ్డ ఏరియాలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అదేశాల మేరకు మంచిర్యాల డి.సి.పి భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా మందమర్రి సీఐ. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అనీ,కాలనీ లలో ఎవరైనా కొత్త వ్యక్తులు,పాత నేరస్తులు ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా ఏవైనా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. స్వీయ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

రామకృష్ణాపూర్ యస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై. వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ షీ టీమ్ , డయల్ 100కి పలు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడ%శీ% జరిగింది, ఏదైనా సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు.

ఈ కార్యక్రమం లో సుమారు 73 ద్విచక్ర వాహనాలు ఒక కారు, ఒక ఆటో లను అదుపులోకి తీసుకోని అందులో సరైన పత్రాలు లేని వాటికీ జరిమానా విధించి, నెంబర్ ప్లేట్స్ లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమం లో మందమర్రి యస్.ఐ. రాజశేఖర్, దేవాపూర్ యస్.ఐ. ఆంజనేయులు, కాసిపేట్ యస్.ఐ. ప్రవీణ్ కుమార్ లతో పాటు ఆర్ ఎస్ ఐ వెంకటేష్ స్పెషల్ అర్మ్డ్ సిబ్బంది, నార్కోటిక్ స్పెషల్ టీమ్ వారు తమ జాగిలాలతో పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కు హాజరైన లవ్ ఫెయిల్యూర్స్ సాంగ్స్ పాడిన గాయకుడు రాము



అక్షరవిజేత,దేవరకొండ : అల్లాహే అల్లా, గాయపడిన మనసు నాది లే ఇలాంటి ఎన్నో లవ్ సాంగ్, లవ్ ఫెయిల్యూర్ సాంగ్ పాడిన మిత్రుడు రాము జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ లో జరిగే కార్యక్రమంలో హాజరైన మిత్రుడు రాము సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జనసేన పార్టీ ఇంచార్జ్ బంజర సినీ అసోసియేషన్ అధ్యక్షులు కొర్ర చందు నాయక్ దేవరకొండ బంజారా కళాకారుల తరఫునుంచి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు రాబోయే పాటల గురించి సినిమాల గురించి వారితో చర్చించడం జరిగింది చందు నాయక్ చేయబోతున్న సినిమాలో సింగర్ రాముతో ఒక పాట పాడించబోతున్నారని ఆ విషయం గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో వినోద్ నాయక్ యూట్యూబ్ స్టార్ గణేష్ నాయక్ నెహ్రూ నాయక్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

# పంట పొలాలు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపండి

### -కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



అక్షర విజేత, కొవ్వూరు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శు క్రవారం సమావేశ మందిరంలో జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతంగం నాన అవస్థలు పడ్డారని. తాము పండించిన పంటని అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారని. ఒక్క అకాల వర్షాలతో. ధాన్యం తడిచి. దానిని కొనేనాధుడు లేక అవస్థలు పడ్డారని వాపోయారు. కొవ్వూరు నియోజకవర్గం లో కొవ్వాడ కాలువ ద్వారా పంట పొలాలు ముంపుకు గురవుతు న్నాయని దానివల్ల రైతాంగం నష్టపోతున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. పంట పొలాలు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సర్వసభ్య సమావేశంలో. తెలుగుదేశం, జనసేన, బిజెపి తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, శాసనసభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా బొమ్మల యాదగిరి



అక్షర విజేత సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మాజీ అధ్యక్షులు సిద్దిపేట పట్టణం 37 వార్డు అంబేద్కర్ నగర్ పోచమ్మ గల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండి వెంకటేష్ తమ్ముడు బండి నగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శుక్రవారం రోజు వారి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని మరియు మనో ధైర్యాన్ని ఇచ్చారు మరియు సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అదేవిధంగా చూస్తా మనీ హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో నక్క రాకేష్. పోతుల నరేష్. దువ్వల వంశీకృష్ణ. దాసరి రవి. మద్దెల మహేష్ బాబు. నూకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు



అక్షర విజేత సిద్దిపేట శుక్రవారం రోజు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల కమిటీని జిల్లా కో కన్వీనర్ జంజీరపు ఎల్లేష్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. అర్బన్ మండల కన్వీనర్ గా అమ్ముల వెంకటయ్య , పేయల నాగరాజు ఏడ మధును కన్వీనర్ గా నియమించడం జరిగింది కో కన్వీనర్ గా టి.అరవిందు నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బొమ్మల విజయ్ పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం కాపాడిన పోలీసులు

**అక్షర విజేత కొండపాక** ఓ వ్యక్తి కత్తితో పొడుచుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు 100కు ఫోన్ చేసి తెలపడంతో స్పందించిన కుక్కనూరు పెల్లి పోలీసులు బాధితుడిని ఆస్పత్రికి తరలించి రక్షించారు .పూర్తి వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలామ్ మదా పూర్ గ్రామానికి చెందిన ఎరుకల రాజయ్య అనే వ్యక్తి కొడకండ్ల సమీపంలో కత్తితో పొడుచుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పోలీసులకు తెలిపారు. స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 సిబ్బంది సహకారంతో గజ్వేల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం కుటుంబీకులకు అప్పగించి మెరుగైనవైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు కుక్కునూరుపల్లి పోలీసులు తెలిపారు.



# శ్రీశైలంలో ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానం ధర్మ ప్రచారంలో భాగంగా శ్రావణ నాల్గవ శుక్రవారం రోజు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది. ఆలయ ఉత్తర ద్వారం ఎదురుగా ఉన్న చంద్రావతి కళ్యాణ మండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయటం జరిగింది. దాదాపు 1500 మంది భక్తులు ఈ వ్రతాన్ని నిర్వహించారు వీరిలో 600 కి పైగా చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. ఈ వ్రతములో పాల్గొన్న వారందరికీ చీర, రవికవస్త్రం, తులసి మొక్క అందజేశారు.శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లను కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, ఆలయ విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, ఐ.టి.డి.ఏ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇవిటీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...

-భీమవరం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ ...



**అక్షరవిజేత,భీమవరం:** ఇవిటీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ విషయం లో ఎవరైనా తప్పు చేసిన నిబంధనలు ఉల్లంఘించిన అరెస్టు చేయడం తధ్యమని భీమవరం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భీమవరం టూ టౌన్ పోలీస్ సిబ్బంది తో కలసి గురువారం (ఈరోజు) స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వాహన తనిఖీ తో పాటు ఈవిటిజర్లపై దృష్టి సాధించారు . ఈ సందర్భంగా కాళీ చరణ్ మాట్లాడుతూ ఎవరైనా విద్యార్థులు, మహిళల పట్ల కానీ తోటి స్నేహితుల పట్ల గాని అసభ్యంగా ప్రవర్తించిన, వారికి ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని, అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు అరెస్టు చేయడం జరుగుతుందని కాళీ చరణ్ అన్నారు. భీమవరం టూ టౌన్ పరిధిలో గల కళాశాల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిని తమ పోలీస్ సిబ్బంది తక్షణం అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆకతాయి లను హెచ్చరించారు.మహిళలు గాని, బాలికలు, ఎవరైనా వేధిస్తే ఈ క్రింది నెంబర్ కు 9440796634 సమాచారం ఇవ్వగలరని, చేసిన వారి పేర్లను రహస్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా కాళీ చరణ్ తెలిపారు

# కుక్కను తప్పించపోయి అదుపుతప్పి బోల్తా పడిన కారు

-ముగ్గురు ఉపాధ్యాయులకు గాయాలు





**అక్షర విజేత కొండపాక** అడ్డంవచ్చిన కుక్కను తప్పించబోయిన కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన కుకునూర్ పల్లి శివారులో రాజీవ్ రహదారి పై శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.సిద్దిపేట కు చెందిన ఉపాధ్యాయులు మల్లారెడ్డి,వెంకటేశ్వర్లు,చైతన్య లు కుకునూర్ పల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విధినిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం కారులో ముగ్గురు పాఠశాలకు వెళ్తున్న క్రమంలో కుకునూర్ పల్లి వచ్చే ముందు మలుపు వద్ద కుక్క అడ్డం రావడం తో తప్పించే ప్రయత్నంలో కారు అదుపు తప్పి చెట్టు కు ఢీ కొట్టి రోడ్డుపైకి దూసుక వచ్చి బోల్తా పడింది.దాంతో కారులో ఉన్న వెంకటేశ్వర్లు కు తీవ్ర గాయాలు కాగా,మల్లారెడ్డి,చైతన్య లకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్,రమేష్ లు చేరుకుని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తెరలించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 9 మందికి రూ.15.000/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి రూ. 15,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# శాంతియుతంగా వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి : సీఐ నరేష్

**అక్షర్ విజేత జుక్కల్ ప్రతినిధి** వినాయక పండగ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని బిచ్కుంద సీఐ జగడం నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో మండలంలోని వినాయక మండపాలు ఏర్పాటు చేసే సభ్యులతో, ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వినాయక పండగ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనంలో డీజే సౌండ్లు వినియోగించవద్దని , మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండప వివరాలను పోలీసు అధికారులకు సమర్పించాలని అన్నారు. వినాయక ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించడానికి యువత సహకరించాలన్నారు. విద్యుత్తు, పంచాయతీ, అధికారులతో సమన్వయం చేసుకొని నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. యువత సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి, వినాయక మండపాల నిర్వాహకులు, ముస్లిం సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయికి అలవాటు పడిన యువకుల అరెస్టు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** గంజాయికి అలవాటు పడిన పలువురు యువకులను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. సీఐ మాట్లాడుతూ.. కాగజ్ నగర్ మండలం ఈస్గామ్ పోలీస్ స్టేషన్ పరిధి విలేజ్ నెం-1 గ్రామంలో రాజకుమార్ ఇంట్లో తనిఖీ చేయగా అతని వద్ద 55గ్రా. గంజాయి లభించిందన్నారు. గంజాయి తీసుకోవడానికి వచ్చే యువకులను మాటువేసి చాకచక్యంగా వారిని కూడా అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# తల్లి మృతితో అనాధగా మారిన దుర్గకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామి ఇచ్చారు.




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** తానూర్ మండలం బెల్ తారోడ గ్రామంలో తల్లి మృతితో అనధగా మారిన చిన్నారి దుర్గను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో పెద్దమ్మ అనిత, గ్రామస్తుల సమక్షంలో కలెక్టర్ దుర్గకు 6వ తరగతిలో ప్రవేశం కల్పించారు. దుర్గ చదువుకు అవసరమైన బ్యాగులు, కాస్మోటిక్స్, దుస్తులు, నోటు పుస్తకాలను అందించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గ ఉన్నత చదువులు చదివేలా ప్రభుత్వం తరఫున అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారికి అన్ని వసతులు కల్పించాలని, ఎలాంటి సమస్యలున్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల తరగతి గదులు, వసతి గృహాలు, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందించాలని ఆదేశించారు. నాణ్యమైన వస్తువులు, కూరగాయలను మాత్రమే వంటకు వినియోగించలన్నారు. విద్యార్థులకు ఆర్వో ప్లాంటుల ద్వారా శుద్ధిచేయబడిన తాగునీటిని అందించాలని, ప్రతిరోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, తానూర్ ఎంపీడీవో అబ్దుల్ సమద్, తహసీల్దార్ లింగమూర్తి, పట్టణ తాహసిల్దార్ రాజు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవి మురళీ, సగ్గం రాజు, శ్రీదేవి, ప్రిన్సిపాల్ గీత, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవతల కొండపై గుప్త నిధుల తవ్వకాలు

**-11వ శతాబ్దానికి చెందిన దిగంబర కాలభైరవ విగ్రహాన్ని దొంగిలించిన దుండగులు**



అక్షరవిజేత,టేక్మాల్ మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని కారతీయుల కాలానికి చెందిన అతి పురాతనమైన 11వ శతాబ్దానికి చెందిన తుంబురీశ్వరాలయం ఉన్నది. చుట్టుకొండలు కొండలమధ్యలో 300 ఎకరాల విస్తీర్ణంతో కొలను కలిగి ఉంటుంది ఈ కొలను మధ్యలో ఓ పెద్ద గుట్ట గుట్ట ఉంటుంది దానినే దేవతల గుట్టగా పూర్వీకులు పిలిచేవారు. ఈ గుట్ట లోపల పెద్ద పెద్ద గృహాలు ఉంటాయి. గుట్ట పైబాగన దిగంబర బాహుబలి కాలభైరవ విగ్రహం నిటారుగా నిలబడి ఉంటుంది. ఈ విగ్రహం సుమారు 11వ శతాబ్దానికి చెందిందని ఇక్కడ ఉన్న శిలా శాసనాలు తెలుపుతాయి. గతంలో కొంతమంది దుండగులు, నిటారుగా ఉన్న ఏకశిలా దిగంబర బుద్ధ విగ్రహాన్ని దొంగిలించాలని ప్రయత్నించారు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. అంత సర్దుమనిగింది అనుకున్న క్రమంలోనే శుక్రవారం ఉదయం సూరంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మేకల కాపరులు మేకల మేతకు ఈ దేవతల కొండపైకి వెళ్లారు. అక్కడ విగ్రహం లేకపోవడంతో చుట్టుపక్కల పొదలలో చూడగా (బులోరా)వాహన టైర్లు పెద్ద పెద్ద కర్రలు వరుస క్రమంలో కనిపించడంతో కాస్త దగ్గరకు వెళ్లి చూడగా విగ్రహాన్ని దొంగిలించారని వారికి అనుమానం వచ్చి సూరంపల్లి వేల్పుగొండ గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వెంటనే గ్రామ పెద్దలు యువకులు వెళ్లి చూశారు.అక్కడ విగ్రహాన్ని దొంగిలించడం జరిగిందని తెలుసుకున్నారు. ఇరు గ్రామస్తుల పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగానే పోలీస్ సిబ్బంది వచ్చి విగ్రహం ఉన్నచోట చుట్టుపక్కల పరిశీలించగా విగ్రహాన్ని తరలించడానికి గల పూజా సామాగ్రి టైర్లు కర్రల తాళ్లు నీటిలో తరలించడానికి ట్రాక్టర్ ట్యూబుల సహాయంతో విగ్రహాన్ని తీసుకెళ్లినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ ఇరు గ్రామాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్సై దయానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామల తాజా మాజీ సర్పంచ్లు బోయిని నారాయణ, కొండ భాగయ్య, గ్రామ పెద్దలు ముకుందరావు దేశ్పాండే, అంజా గౌడ్, బోయిని మల్లేశం, అబ్బనీ సాయిలు, మూడ నర్సింలు, రాజు, అంబయ్య, బ్రహ్మం, సాయా గౌడ్ సాయిలు, ఇరు గ్రామాల పెద్దలు యువకులు ఉన్నారు.

# రామకృష్ణాపూర్ లో స్థానిక సమస్యలకు పరిష్కారం జరగడం లేదు

**-ఫ్లై ఓవర్ బ్రిడ్జి వెంటనే పూర్తి చేయాలి.**

**-పెన్షన్దారులకు బ్యాంకు ద్వారా పెన్షన్ చెల్లించాలి.**



అక్షర విజేత రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ రాష్ట్ర సమితి సబ్యులు రేగుంట చెంద్ర శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సంధర్బంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మట్లాడుతూ. స్థానిక సమస్యలకు పరిష్కారం జరగడం లేదు అన్నారు. ఎంఎల్ఏ ఎన్నికలు జరిగి సుమారు 10 నెలలు గడుస్తున్న స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదనీ దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనితో పాటుగా స్మశాన వాటిక లేకపోవడం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి కాకపోవటం, ఇండ్ల పట్టాల కు సంబంధించి సర్వే నిలిపి వేయడం వల్ల చాలామందికి పట్టాలు పొందలేక పోయారన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు. పెన్షన్లు పోస్టఆఫీస్ ల ద్వారా ఇవ్వడం ద్వార వృద్ధులకు, వికలాంగులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి బ్యాంక్ ల ద్వార ఇవ్వాలని కోరారు. దంప్ యార్డ్ నిర్మాణం, మిషన్ భగీరథ నీళ్ళు స్థానికంగా మౌలిక వసతులు కల్పించాలిని కోరారు.పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సబ్యులు మిట్ట పెల్లి పౌల్, నక్క వెంకట స్వామి, కమలమ్మ, వనం సత్యనారాయణ, సీపీఐ నాయకులు ఎగుడ మొండి, జంగపెల్లి సత్యనారాయణ, గుడిసెల గురవయ్య ,మద్దెల శంకర్, గుమాస మల్లేష్ ,మారపెల్లి రవి, మదాసు శంకర్ ,కారుకూరి రయాలింగు, మామిడాలా సత్తి, ముకుంద రెడ్డీ, హుస్సేన్, బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# లెండి ప్రాజెక్టును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లెండి ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు ఎమ్మెల్యే ప్రాజెక్టు పనులు పరిశీలించి అధికారులను అడిగి ప్రాజెక్టు ప్లానింగ్ మరియు ఇతర వివరాలు తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం ప్రారంభించిన లెండి ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయని అన్నారుగత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రాజెక్టు పూర్తి అయితే నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో దాదాపు 22 నుండి 25 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టు నిర్మాణంపై చర్చలు జరుపుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు.అంతరాష్ట్ర జల సమస్యల పరిష్కారం కొరకు ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపడుతామన్నారు.ప్రాజెక్టుకు కావాల్సిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్నారు.2025 నాటికి జుక్కల్ నియోజకవర్గానికి లెండి ప్రాజెక్టు నీళ్లు తీసుకొస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోటి లక్ష్మీ కాంతారావు హామీ ఇచ్చారు.

## గౌరవెల్లి ప్రాజెక్టును పరిశీలించిన ఫిషరీస్ స్టేట్ డైరెక్టర్



అక్షర విజేత సిద్దిపేట మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి ప్రాజెక్టులో ఇంటిగ్రేటెడ్ ఫిషరీస్ డెవలప్మెంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు మత్స్య శాఖ రాష్ట్ర డైరెక్టర్ ప్రియాంక అలా, సిద్దిపేట కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు. అనంతరం కోహెడ మండలంలోని శనిగరం ప్రాజెక్టులో పనిచేయని స్థాయిలో ఉన్న పురాతన మత్స్య విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని పరిశీలించారు.

## నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శించిన ఎమ్మెల్యే దొంతి



అక్షర విజేత నర్సంపేట/ దేవాదాయ ఎత్తిపోతల ప్రాజెక్టు భారీ నీటిపారదల శాఖ ఆయకట్టు అభివృద్ధి మంత్రివర్యులు నల్లమద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశానికి హాజరై, నీటిపారదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ధనసరి సీతక్క తో కలిసి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ను సందర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.అనంతరం నీటి పారదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఏటూరునాగారం ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడు తూ నర్సంపేట నియోజకవర్గంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కాలువలను వెంటనే పూర్తి చేయాలని, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తోపాటు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు..

# డెంగ్యూ, వైరల్ ఫీవర్ లపై జాగ్రత్తగా ఉండాలి

**-గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి.**

**-సీజనల్ వ్యాధులపై సమావేశం ఏర్పాటు.**

**-హాజరైన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ బి విజయలక్ష్మి,ఎంపీడీవో బన్సిలాల్.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ బి విజయలక్ష్మి.ఫరూక్ నగర్ మండల కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో బన్సిలాల్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఎంపిడివో మాట్లాడుతూ, వ్యాధుల పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలని,వైద్య ఆరోగ్యశాఖ వారు సూచించే సూచనలు పాటిస్తూ, ప్రతి ఒక్కరు గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రత్యేకంగా కార్యక్రమాలు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.అలాగే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఏ గ్రామంలో జ్వరాల కేసులు ఎక్కువగా వస్తున్నాయో గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ,,,వచ్చే సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయించాలని సూచించారు.ఈగలు మరియు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, ఫైలేరియాసిస్ (బోదకాల వ్యాధి),మెదడువాపు వ్యాధి మరియు వాంతులు,విరేచనాలు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.దోమలు పుట్టకుండా,కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పకుండా పాటించాలని తెలిపారు.గ్రామంలో ఇంటింటి సర్వే తప్పక నిర్వహించాలని ఏఎన్ఎం లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర బాబు, డాక్టర్ హరికిషన్, డాక్టర్ స్రవంతి , డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ నికిత, డాక్టర్ రాఘవేందర్, యాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, సిహెచ్ఓ నాగేష్, ఎంపీహెచ్వోలు శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, పిహెచ్ఎన్ లుదియా, హెల్త్ సూపర్వైజర్లు అమృత, సువర్ణ, పుష్ప మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు...

# నవాబుపేటలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషికి కృతజ్ఞతలు**

**-కాంగ్రెస్ మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతిరెడ్డి**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైంది. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం శుక్రవారం విద్యుత్ అధికారులు స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కోసం విశేష కృషి చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు కాంగ్రెస్ పార్టీ మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు.

# చిత్తూరులో బీభత్సం సృష్టించిన ప్రైవేటు బస్సు

**- ఆటో , ద్విచక్ర వాహనంపై దూసుకెళ్లిన బస్సు -ఒకరు మృతి**




అక్షర విజేత, చిత్తూరు బ్యూరో చిత్తూరు పట్టణంలో శుక్రవారం ఓ బస్సు బీభత్సం సృష్టించింది. వేలూరు నుంచి చిత్తూరుకు వస్తున్న ప్రైవేటు బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో గిరింపేట పాత కలెక్టరేట్ వద్ద ఓ బైకును ఢీకొట్టింది. ఆ తర్వాత రెండు ఆటోలపైకి దూసుకెళ్లింది. బైకు మీద వెళ్తున్న గుడిపాల మండలం చుక్కావారి పల్లి చెందిన గణపతి వయసు (50) సంవత్సరాలు చనిపోయారు. బస్సు డ్రైవరు పరారీలో ఉన్నాడు. ట్రాఫిక్ సీఐ నిత్యబాబు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# వ్యవసాయ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల వ్యవసాయ అధికారితో మాట్లాడిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ఇది రైతు ప్రభుత్వమని,ఏ ఒక్క రైతు నష్ట పోకూడదని, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు

రుణమాఫీకి అర్హత ఉన్నా మాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి సాంకేతిక పరమైనటువంటి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

అర్హులైన ప్రతి ఒక్క రైతుకు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు వ్యవసాయ అధికారులకు చెప్పడం జరిగింది

# పూలాజి బాబా జీవితం ఆచరణీయం,ఆదర్శనీయం

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



అక్షర విజేత జైనూర్ : పరమహంస సద్గురు పూలాజీ బాబా జీవితం అందరికీ ఆదర్శనీయం, ఆచరణీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం సద్గురు పూలాజి బాబా 100వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఉత్సవాలకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, దుర్గు పటేల్ సర్ మేడి లతో కలిసి హాజరై వేడుకలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరమహంస సద్గురు పూలాజి బాబా ఆచరించిన జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. మనం చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేయాలని, నేను చేయగలను అనే దృఢ నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు. చెడు మార్గాలను, చెడు ఆలోచనలను వదిలి మంచి ఆలోచనతో సన్మార్గంలో అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తాము ఎదగడంతో పాటు తోటి వారి అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని, వారు చేసే పనిని ప్రోత్సహిస్తూ చేయూత అందించాలని అన్నారు. ప్రభుత్వం ఆదివాసి, గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన గ్రామాలలో విద్య, వైద్యం ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ధ్యానం ద్వారా మనిషి తనలోని కోపాన్ని, ఆవేశాలను అణచుకొని ప్రతి సందర్భాన్ని ప్రశాంతంగా నిర్వహించే సమర్థతను సాధించవచ్చు అని బాబా ఆచరించి చూపారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామం, ధ్యానం కు కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసికంగా మనసును నియంత్రించుకోవచ్చని తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ పూలాజీ బాబా బోధించిన ప్రవచనాలతో ఎంతోమంది తమ జీవన మార్గాలను మార్చుకొని అభివృద్ధి చెందారని అన్నారు. పూలాజి బాబా బోధించిన ఆధ్యాత్మిక, సత్య జ్ఞానంతో ఎంతోమంది తమ జీవితాలను సన్మార్గాల వైపు మార్చుకొని నేడు సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. మూఢ నమ్మకాలలో జీవించే ప్రజలను ఆత్మ జ్ఞానము ధ్యాన మార్గము ద్వారా ప్రబోధించి వారిని చైతన్య పరిచారని తెలిపారు. జయంతి వేడుకలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్ర, రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. పూలాజి బాబా ఆశయాలను నెరవేర్చే విధంగా భావితరాలకు అందించాలని తెలిపారు. బాబా జయంతి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయడంతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వానికి నివేదించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన గ్రామాలలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల నాయకులు, పటేళ్లు, సర్ మెడిలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు, వాడ పోచమ్మ బోనమెత్తే

**-మెట్టుపల్లిలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల పండుగ**

**-పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి**

**-భక్తాంజనేయ స్వామి గుడి చైర్మన్ పెండెం రాజేందర్**





అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: ఊరు, వాడ పోచమ్మ బోనమెత్తింది. మెట్టుపల్లి గ్రామంలో గ్రామస్తులంతా అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహించుకున్నారు. ఆ గ్రామంలో పురాతనం నుంచి వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ..గ్రామంలోని ప్రజలందరూ సామూహికంగా ఒకేరోజు పోచమ్మ తల్లి దేవతను కొలవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో పోచమ్మ గుడి దేవాలయానికి రోడ్డు మార్గం సరిగా లేని కారణంగా అక్కడికి భక్తులు వెళ్లేందుకు గతంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లడంతో.. అక్కడికి భక్తులు సులువుగా వెళ్లేందుకు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేసి, సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గ్రామస్తులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీ రాధిక గత వారం రోజుల నుంచి గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టి గ్రామాన్ని సుందరీకరించారు. వీధిలైట్లతో గ్రామం కాంతులు వెదజల్లేలా కృషిచేసి..శానిటేషన్ పనులను నిరంతరం కొనసాగిస్తున్న పంచాయతీ సెక్రెటరీ రాధికను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి అర్చకులు పంబాల వారి మంత్రోచ్చారణలు, పోచమ్మ తల్లి పూనకాలతో మహిళలు, డప్పు చప్పుళ్ళ మధ్య కోలాహలంగా..పండుగ వాతావరణంలో బోనాలతో మహిళలు ర్యాలీగా పోచమ్మ తల్లి దేవాలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అనంతరం పాలకాయ కొట్టి..యాటపోతులను, కోడి పిల్లలను హారతినిచ్చారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి గుడి చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజలంతా సుభిక్షంగా, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో జీవితాంతం సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి గుడి గౌరవ సభ్యులు కొమురోజు శ్రీనివాస్, ఏకాంబ రామారావు, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మంద సుధాకర్, యార సమ్మయ్య, గజ్జి రాజు, తెప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి




**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి.**

అక్షర విజేత చండూరు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక శీలా అనసూయ గార్డెన్ లో ఆ పార్టీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు మరియు మండల అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగిడి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బీజేపీ లో చేరడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారని, కావున నాయకులు, కార్యకర్తలు బీజేపీ నినాదం సర్వ వ్యాప్తి, సర్వ స్పర్శి ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహా, జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బోడ అంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశ్వర్లు, యువ మోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేశ్, జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి పడసన బోయిన శ్రీను, నాయకులు జెట్టి యాదయ్య, వరికుప్పల గిరి, బరిగెల లింగస్వామి, నారపాక మహేందర్, మర్ల రమేష్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలి




**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి :** తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ (ఐపీఎస్) ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ లో గంజాయి మరియు మాధకద్రవ్యలు నిర్మూలించేందుకు జిల్లా పరిధిలో పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నార్కోటిక్ డిఎస్పీ సైదులు మరియు నార్కోటిక్ ఇన్స్పెక్టర్ అధికారులకు తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా నార్కోటిక్ డిఎస్పీ సైదులు మాట్లాడుతూ గంజాయి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు.గంజాయి జోలికి పోవాలంటే నిందితులకు భయం కలగాలి అని అన్నారు.అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు వాడకం పై చాలా కఠినంగా వ్యవహరిస్తుందని డిఎస్పీ అన్నారు.

# దొంగతనం చేశారని వ్యక్తి ఫిర్యాదుతో ఇద్దరు వ్యక్తులను విచారించిన ఎస్.ఐ

**అక్షర విజేత :నర్సింహులపేట** మహబూబాబాద్ జిల్లా

నర్సింహులపేట మండలం పత్ని తండా గ్రామనికి చెందిన గూగులోత్ రాందాస్ s/o లింగయ్య, నిన్న అనగా తేది:29.08.2024న తన దగ్గర ఉన్న రూ.2,69,000/- లను తన ఇంట్లో రెండు చిన్న చిన్న టిఫిన్ డబ్బాలలో పెట్టి బయటికి వెళ్ళి తిరిగి ఇంటికి రాగా, ఇంట్లో డబ్బులు ఉన్న డబ్బాలను పగలగొట్టి డబ్బులను దొంగలించుకొని వెళ్లినట్లు తెలిసింది. తను బయటకు వెళ్లేటప్పుడు అతని పొరుగున నివాసం ఉండే భూక్య సుమన్, మరియు భూక్య లచ్చు, అతని ఇంటి వద్ద ఉన్నారని తెలిపి, వాళ్ళ మీద అనుమానం ఉందని వ్యక్త పరిచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.పై నివేదిక ఆధారంగా నర్సింహులపేట పోలీస్ వారు కేసు నమోదు చేసి, క్లూస్ టీం నీ పిలిపించి , దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు లో ఫిర్యాదుదారుడు పైన తెలిపిన వారిపై అనుమానం ఉందని పేర్కొనగా, పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించడం జరిగింది తప్ప ఎవరిని పోలీస్ స్టేషన్ లో కొట్టడం జరగలేదు.అని ఎస్.ఐ తెలిపారు



# పండుగలా శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పవిత్ర సమర్పణోత్సవం





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** భూపాలపల్లి మంజూరు నగర్ లో వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు ఐదవ రోజు శ్రావణ కృష్ణ ద్వాదశి పురస్కరించుకుని స్వామి వారిని విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, ధృవమూర్తికి పంచామృతాభిషేకం, అలంకరణ ప్రధాన హెూమములు మరియు శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పవిత్ర సమర్పణ చేసి విశేష ఆరాధనతో ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు.
అనంతరం తీర్ధ ప్రసాద, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి సతీమణి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. మరియు భక్త జనం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అదే విధంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సాయంత్రం మహాశాంతి హెూమం,సహస్ర దీపాలంకరణ మరియు శ్రీవారి మాడ వీధులందు తీరువీదు ఉత్సవం నిర్వహించనున్నారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపకు పాత్రులుకాగలరని కోరారు.

# నిషేదిత గంజాయి స్వాధీనం

## -ఇద్దరు వ్యక్తులు అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్టం.

**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు గ్రామ శివారులోని వాజేడు ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డు జంక్షన్ వెళ్ళు మార్గం వద్ద ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజాయిని దారిన వెళ్ళే వారికి విక్రయించటానికి వచ్చారానే సమాచారంతో అక్కడికి వెళ్ళగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించగ వ్యక్తులని అదుపులోకి తీసుకొన్న పొన్నాడ దుర్గ శివ తండ్రి రాంబాబు చొప్పల్లి-రామవరం గ్రామం,విఆర్ పురం మండలం అల్లూరి సీతా రామరాజు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,కుంజా నగేష్ తండ్రి ముత్తయ్య రామవరం గ్రామం విఆర్ పురం మండలం అల్లూరి సీతా రామరాజు జిల్లా ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రం. వారిని తనికి చేయగా, సుమారు 15.670 గ్రాముల గంజాయి3,91,750 రూపాయలు విలువ ఉంటుంది అని తెలిపారు.దొరికింది.వ్యసనాలకు బానిసై ఆర్థిక అవసరాల నిమిత్తం అమాయక యువత ను టార్గెట్ చేసి గంజాయి వ్యాపారం చేస్తున్నారు. ఇట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసి వెంకటాపురం సీఐ విచారణ చేస్తున్నట్టు తెలిపారు.సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తూ తెలంగాణ యువతను గంజాయి కి బానిసత్వం చేసి చెడగొట్టే



ప్రయత్నం చేస్తున్నారు.యువత చేడువ్యసనలకు బానిశాలై బంగారు భావిశాత్తు పాడుచేసుకోవద్దు గంజాయి వంటి మత్తు పదార్ధాలు సరపరా చేసిన, సేవించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటాము. గంజాయి కి సంబందించిన ఎటువంటి సమాచారానైనా పోలీస్ వారికి తెలియజేయాలని శివం ఉపాధ్యాయ ఎఎస్పి తెలిపారు.మనవి.

# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి కిషన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## -కేక్ కట్ చేసి సంబరాలు



**అక్షర విజేత జగిత్యాల ప్రతినిధి** జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి.జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో పాత్రికేయులు, స్నేహితులతో కలిసి అధ్యక్షులు కిషన్ రెడ్డి బర్త్డే కేక్ కట్ చేసి అందరికి తినిపించారు.మున్ముందు కిషన్ రెడ్డి ఉన్నత స్థాయిలో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాత్రికేయులు కళాశ్రీ గుండేటి రాజు, పెండెం మహేందర్, చింత రోజా,కడకుంట్ల జగదీశ్వర్, తారక్, పెండెం జలందర్, టి. అక్షారెడ్డి, సారా ఆయాన్స్ రెడ్డి,ఆధ్వి రెడ్డి, వంగల అమర్, టి. అర్జున్ రెడ్డి, వేముల వసంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో ఆరవ వార్డులో బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న జువ్వాడి బ్రదర్స్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల పట్టణంలోని యెకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహెూత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శిఖర ప్రతిష్టాపన మహెూత్సవంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని జువ్వాడి బ్రదర్స్ కు అందజేశారు. అనంతరం భక్తుల విన్నపం మేరకు ( ఎస్.డి.ఎఫ్) నిధులతో ఆలయ ప్రాంగణంలో బోర్ వేయించగా అట్టి బోర్ ను జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యెకీన్ పూర్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ధన్వాడ మండలానికి ఎమ్మెల్యే రాక

**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ** ధన్వాడబీ నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని తిమ్మారెడ్డి కుంట తండా గ్రామంలో జల్ది బిందె మరియు ఆంజనేయ స్వామి అభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రానున్నట్లు ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.నరహరి ముదిరాజ్ తెలిపారు.చివరి శ్రావణ శనివారం ఉదయం 10:30 నిమిషాలకు జరగబోయే ఈ కార్యక్రమానికి భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రైవేటు ల్యాబ్ లు తనిఖీ



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం, వాజేడు గ్రామలలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ డిప్యుటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.గ్రామీణ వైద్యులు ప్రాథమిక చికిత్స మాత్రమే నిర్వహించాలని, అవసరమైన కేసులను ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని ఆదేశించారు. యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ను ఆర్ఎంపీలు వినియోగించవద్దని ఆదేశించారు. అలాగే రక్త పరీక్షా కేంద్రాలను కూడా తనిఖీలు నిర్వహించి సంబంధిత లేబరేటరీ ఇన్చార్జిల అర్హతలను ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుర్తి గేట్ సాయిబాబా ఆలయం లో శనివారం ప్రత్యేక పూజలు

**అక్షర విజేత పిట్లం.** శ్రావణమా సందర్భం గా చివరి శనివారము31.08.2024 కుర్తి సాయిబాబా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నప్రసాదాన్ని నిర్వహిస్తామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకోవాలని పూజా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవచనాలు భక్తి గీతాలు భజన కార్యక్రమం అన్నదానం ఉంటుందని పండితులు పాల్గొంటారు కావున వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# సాహిత్య రత్న, లోక శాహిర్ అన్నా భావు సాఠే 104వ జయంతి వేడుకలలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**అక్షర విజేత,బిచ్కుంద :** బిచ్కుంద మండలంలోని రాజుల్లా గ్రామంలో సాహిత్య రత్న, లోక శాహిర్ అన్నా భావు సాఠే 104వ జయంతి వేడుకలలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజుల గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నా భావు సాఠే విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏటా మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడమే గాక చూపించిన మార్గాల్లో నడవాలని, వారి ఆశయ సాధనల కోసం పునరంకితం కావాలని సూచించారు.గ్రామంలోని ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

# ఎన్టీఆర్. వైఎస్..చంద్రబాబు.. కేసీఆర్ లా.. రేవంత్ బ్రాండ్.. హైడ్రా

మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీ (హైడ్రా)ను తీసుకొచ్చారు. రంగనాథ్ వంటి సిన్సియర్ ఐపీఎస్ సారథ్యంలో ఇప్పుడు హైడ్రా కలకలం రేపుతోంది. చెరువులను ఆక్రమించి విలాసవంతమైన భవనాలను కట్టుకున్న బడా బాబుల పనిపడుతోంది. ఇదంతా విజయవంతంగా సాగితే.. రేవంత్ కు ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఆర్ తరహాలో బ్రాండ్ ఇమేజ్ తెచ్చే కార్యక్రమమే. వాస్తవానికి హైడ్రా మూడు నెలల కిందట ఏర్పాటైన సమయంలో ఎవరూ ఈ స్థాయిలో పనిచేస్తుందని భావించలేదు. అప్పటికి లోక్ సభ ఎన్నికల హడావుడి కూడా ఉండడం ఓ కారణం. ఇప్పుడు మాత్రం హైడా అంటేనే హడలెత్తిపోతున్నారు.

హైదరాబాద్ నగరంలో చెరువు భూముల్లో అక్రమంగా నిర్మించుకున్న కట్టడాల్లో దాదాపు 95 శాతం బడా బాబులవే. వాటిని కూల్చడాన్ని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారు. పెద్దలను దెబ్బతీయడం ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల ముఖ్యమంత్రిగా రేవంత్ ఇమేజ్ సంపాదిస్తున్నరు. కుటుంబ సభ్యులు, సొంత పార్టీ నేతలు, మంత్రులు అన్న తేడాను ఆయన చూపడం లేదు. నిష్పాక్షికత కలిగిన డైనమిక్ సీఎంగా ఇమేజ్ పొందే లక్ష్యంతో ఉన్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఇదంతా ముున్ముందు చరిత్ర తిరగేస్తే సీఎంలలో తనకంటూ పేజీ ఉండాలని రేవంత్ కోరుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది.

# వినాయక నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి -జగిత్యాల డి.ఎస్పి డి .రఘుచందర్




**అక్షర విజేత,రాయికల్:** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జగిత్యాల డిఎస్పి డి. రఘుచందర్ అన్నారు.
రాయికల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జగిత్యాల డి.ఎస్.పి రఘుచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గణేష్ నవరాత్రోత్సవ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీ.ఎస్పీ) డి. రఘుచందర్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని, వినాయకస్వామి నిమజ్జన ఊరేగింపులో డీ.జే లు వినియోగించవద్దని, మండపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
యువత ఏర్పాటుచేసుకొనే తమ గణేష్ మండప వివరాలను పోలీసు అధికారులకు సమర్పించాలని అన్నారు. పోలీసులతో యువత సహకరించి వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా, జరుపుకోవాలని అన్నారు. విద్యుత్తు, పంచాయతీ, పురపాలిక అధికారులతో సమన్వయం చేసుకొని పోలీస్ శాఖ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది. యువత ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీ.ఐ. వై. కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై టి. అశోక్ రాయికల్ పట్టణ మరియు మండల గ్రామాల గణేష్ ఉత్సవ యువజన సంఘాలు, నాయకులు, యువకులు, కుల సంఘాల నాయకులు, తదితరులున్నారు.

# గురుకులాల్లో సిబ్బంది పెత్తనం ఏంటి?

**-మీరు పరీక్షలలో ఎలా పాస్ అవుతారో చూస్తాం అంటూ బెదిరిస్తున్న సిబ్బంది.**

**-పట్టించుకోని ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు.**

**-గురుకుల విద్యార్థుల కండ్లల్లో కారం కొట్టిన సిబ్బంది.**

**-మండిపడుతున్న హ్యూమన్ రైట్స్ జిల్లా ఫోరం కమిటీ.!**




**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తేరగా(అవకాశం,ఉట్టి పుణ్యానికి)వచ్చిందని ఎవరైనా దాన్ని అలుసుగా తీసుకొని,ఎదుటి వాళ్ళని ఇబ్బంది పెడుతూ,సంతోష పడుతుంటారు చాలామంది, కానీ వీళ్లను వెన్నంటి కొంతమంది ఉంటారని తెలియదు వీళ్ళకు పాపం.. ప్రభుత్వము ఉచిత విద్య,వసతులు,సౌకర్యాలు కల్పిస్తే, కొంతమంది మూర్ఖపు శికామణులు దీని అలుసుగా తీసుకొని విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతుంటారు,పెడుతున్నారు...
తెలియదనుకుంటారేమో గానీ,మూడో కన్ను ఒకటి ఉంటుంది అదే(నిఘానేత్రం)మీడియా, ఏ మూలన ఎక్కడ దాక్కున్నా ఏం జరిగినా, ఇట్టి పసిగడుతుంది బయటపెడుతుంది తస్మాత్ జాగ్రత్త.!ఇక ఇదంతా ఎందుకంటారా,,, అక్కడికే వస్తున్నా...మన రంగారెడ్డి జిల్లా,శంషాబాద్ మండలంలోని పాలమాకుల గురుకుల పాఠశాలలో సిబ్బంది విద్యార్థులను తమ పిల్లలాగా చూసుకోవాల్సింది పోయి,వాళ్ల కళ్ళల్లో కారం కొట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది...స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలమాకుల గురుకుల హాస్టల్లో విద్యార్థులకు పురుగులు అన్నం పెట్టి,ఉపాధ్యాయులు మాత్రం వేరే కూరలు చేసుకుని తింటున్నారని విద్యార్థులు అడిగిన పాపానికి,మేం అడిగితే ఇంటి నుండి తెచ్చుకోండని అంటున్నారని విద్యార్థులు మీడియా ద్వారా వారి ఆవేదనను చెబుతున్నారు.ఇదొక్కటే కాదు ఇక్కడ మంచి నీటి సమస్య కూడా ఉందని విద్యార్థినిలు చెబుతున్నారు. బయటకి చెప్పలేని పదజాలంతో బూతులు తిడుతున్నారని హాస్టల్ విద్యార్థినులు ఆవేదన చెందుతూ చెబుతున్నారు.భరోసా ఇవ్వాల్సిన ఉపాధ్యాయులే ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ ఏమైనా జరిగింది బయటకి తెలిస్తే చెబితే,10వ తరగతి పరీక్షల్లో మేము ఫెయిల్ అవుతమని బెదిరిస్తున్నారని చెబుతున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు సీఎం రావాలి,మా ,సమస్యలు పరిష్కరించాలని రోడ్డు మీద బైటాయించి ధర్నా చేసిన విద్యార్థినిలు. మరి వీరిపై విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు,ప్రభుత్వం,అధికారులు,ఎలాంటి నిర్ణయాలు,చర్యలు తీసుకుంటారో చూడాలి..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com